క్లుప్తంగా

నైతిక విలువలు అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న దేవేందర్ పటాస్కర్

కైలాస్‌నగర్: విద్యార్థులు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు, క్రమ శిక్షణ అలవర్చుకోవాలని ఓ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ దేవేందర్ పటాస్కర్ అన్నారు. శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. సంజయ్‌నగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులచే శాంతి మంత్రాలు, వేద మంత్రాలు, భగవద్గీత శ్లోకాలు, భజనలు ఆలపించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు భూమన్న, కోరెడ్డి. లెనిన్, లంక హనుమాండ్లు, అంగల్‌వార్ సాయి, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీధర్, ఉపాధ్యాయులు ఆనంద్ భవాని, కబీర్ దాస్, పూర్ణచంద్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బోథ్: మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు లింగారెడ్డి శనివారం ఆయనను పరామర్శించాడు. రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు

ఆదిలాబాద్‌టౌన్: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు తరలిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని టీటీడీసీ కేంద్రం నుంచి మావల వెళ్లే మార్గంలో ఆదివారం ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రణయ్ తెలిపారు. పట్టణంలోని ఐలవ్ ఆదిలాబాద్ నుంచి మావల పోలీస్‌స్టేషన్ వరకు ఉదయం నుంచి రాత్రి వరకు సామాన్య ప్రజలకు అనుమతులు లేవని, ఇతర అంతర్గత రోడ్లను వినియోగించుకోవాలని సూచించారు. కేఆర్‌కే కాలనీవాసులు తిరుమల పెట్రోల్ బంక్ మీదుగా ఉన్న దారిని వినియోగించుకోవాలని సూచించారు. హ్యాండీక్యాప్ కాలనీ, ఆర్‌ఆర్‌నగర్ కాలనీవాసులు సరస్వతీనగర్ మీదుగా ఉన్న దారులను వాడుకోవాలని పేర్కొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటాం

నేరడిగొండ: మండల కేంద్రంలో ఈనెల 18 నుంచి నేరడిగొండ ప్రీమియర్ లీగ్ పోటీలు జరగనున్నాయి. దీంతో యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు హసన్ ట్రేడర్స్ నిర్వాహకుడు ఎండీ షాదాబ్ పాషా శనివారం సర్జికల్ స్ట్రైకర్స్ జట్టు సభ్యులకు క్రీడా దుస్తుల కోసం రూ.10వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో జట్టు కెప్టెన్ జకీ ఉల్లా, లీగ్ నిర్వాహకులు లఖన్, అనిల్, దినేష్, యోగి, హరీష్, గణేష్, సిద్ధు పాల్గొన్నారు.

జయంతి విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎదులాపురం: ఉట్నూర్ మండలంలోని ఉమ్రి గ్రామంలో ఈనెల 14న నిర్వహిస్తున్న బీఆర్ అంబేద్కర్, బుద్ధుడి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా సాహెబ్ జబాడే పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో శనివారం అసోసియేషన్ బాధ్యులతో కలిసి పోసర్ ఆవిష్కరించారు. ఉదయం 9 గంటలకు జయంతి ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు.

ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం



రోడ్డుపై పడిన రేకుల షెడ్డు, విద్యుత్‌స్తంభాలు

సిరికొండ: మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రేకుల షెడ్డు ఎగిరిపోయి రోడ్డు మీద పడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. మూడు విద్యుత్ స్తంభాలు విరిగి పడి నేల కొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ఉట్నూర్‌రూరల్: మండలంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం శనివారం కురిసింది. గత రెండు రోజులుగా సాయంకాలం వర్షం కురుస్తుండటంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపసమనం పొందారు. పలుచోట్ల రాళ్ల వర్షం కురిసింది. రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

- కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి



కైలాస్‌నగర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

కైలాస్‌నగర్: ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రజాసేవభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి, ఆదిలాబాద్ రూరల్ మండలం పార్డి(బి) గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గ్రామాలన్నింటిని అభివృద్ధి చేసుకుందామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, కొండ గంగాధర్, గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి, గంగారెడ్డి, సుధాకర్ గౌడ్, రఫీక్, శంకర్ భోక్రే పాల్గొన్నారు.

నేరడిగొండ: గ్యారంటీ పథకాలతో పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఏలేటి అశ్విన్ రెడ్డి అన్నారు. శనివారం తేజాపూర్, బుద్దికొండ, నేరడిగొండ మండల కేంద్రంలో గడపగడపకూ మన కాంగ్రెస్ ప్రజాయాత్ర నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. హస్తం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బద్దం పోతారెడ్డి, సాగర్ రెడ్డి, భోజారెడ్డి, బుక రాములు, బొర్ర నవీన్, గడ్డం నరేష్ రెడ్డి, రాంలక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎదులాపురం: ఇండియా కూటమి, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు శనివారం ప్రచారం చేశారు. పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్, రణదీవెనగర్ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బండి దత్తాత్రి, మంజుల, లంక జమున, కోవ శకుంతల, పోసాని, పంచపూల, రేణుక, ఉస్మాన్, ఆరిఫా బేగం, ముడుపు ప్రభాకర్‌రెడ్డి, నళినీరెడ్డి, గొరాల సుభాష్, అర్జున్, ఎర్రజి హరీష్, దత్తు, శ్రీకర్ పాల్గొన్నారు.

తలమడుగు: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని తలమడుగు జెడ్పీటీసీ గణేశ్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని సుంకిడి, ఉండం, కుచులాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. సుంకిడి గ్రామానికి చెందిన మైసమ్మ సంఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరగా.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజేశ్వర్, ప్రకాష్‌రావు, మాధవ్, వెంకన్న, మోహన్ రెడ్డి, పోతన్న, దేవిదాస్ పాల్గొన్నారు.



నేరడిగొండ: తేజాపూర్..



బోథ్: ప్రచారం చేస్తున్న నాయకులు

తాంసి: ఇచ్చిన హమీలను అమలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని భీంపూర్ కన్వీనర్ అశోక్ కోరారు. శనివారం మండలంలోని అర్లి(టి) గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రామయ్య, దేవారెడ్డి, రమేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: బీజేపీ గత పదేళ్లలో చేసిందేమీ లేదని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మావల మండల కేంద్రంలో ప్రచారం చేపట్టారు. అనంతరం ఉపాధిహామీ కూలీలను కలిసిన కాంగ్రెస్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, దొగ్గలి గంగయ్య, గాలిపెల్లి నాగన్న, వెంకటేశ్, శ్రీను, అడెల్లు, బాలకృష్ణ, అనిల్, ప్రశాంత్, మునీర్ ఖాన్, గంగన్న పాల్గొన్నారు.

బోథ్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. చివరి రోజు కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. బోథ్, సొనాల, కౌఠ(బి), నిగిని, బాబెర, మర్లపెల్లిలో ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమంలో గొర్ల రాజుయాదవ్, చట్ల ఉమేష్, సురేందర్, షాకీర్, షేక్, సల్ల రవి, గంగాధర్, లోలపు పోశెట్టి, దేవన్ర, శ్రీకాంత్, నగేశ్, అనిల్ అప్ప, సంజీవ్ పాల్గొన్నారు.



తలమడుగు: నినాదాలు చేస్తున్న నాయకులు

నార్నూర్: పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు రాజులగూడ, మాన్కాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గడప గడపకూ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ చేతి గుర్తుకే ఓటు వేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చి హామీలను క్రమం తప్పకుండా నేరవేరుస్తారన్నారు. మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, ఎంపీటీసీ పరమేశ్వర్, పీఏసీఎస్ డైరెక్టర్ కాంతరావు దుర్గే, రాథోడ్ ఉత్తం, దాదేఅలీ, లోఖండే దేవురావు, ప్రణీత బానోత్, నిర్మలాబాయి, పద్మాబాయి పాల్గొన్నారు.

'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'



జైనథ్: ప్రచారం చేస్తున్న జోగు రామన్న



ఉట్నూర్‌రూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు

జైనథ్: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శనివారం మండలంలోని సావాపూర్, బాలాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన పథకాలు వివరించారు. బీజేపీకి మత రాజకీయాలు తప్పా.. చేసిందేమి లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి, ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ సావాపూరే విజయ్, బాలాపూర్ మాజీ సర్పంచ్ జక్కుల వినోద్, తదితరులు ఉన్నారు.

'బీజేపీ నాయకుల వసూళ్ల దందా'

ఆదిలాబాద్‌టౌన్: హిందూ సిద్ధాంతాలపై ఏమాత్రం అవగాహన లేని కొందరు బీజేపీ నాయకులు వ్యాపారులను నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ అభ్యర్థి నగేశ్, బీజేపీ నాయకుడు అశోక్‌లు లోకసభ ఎన్నికల కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే మరింత ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. నాయకులు వీజ్జగిరి నారాయణ, అజయ్, మెట్టు ప్రహ్లాద్, ఏజాజ్, రాజు, రాము, నయీమ్, పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉండి, ప్రశ్నించే గొంతుకైన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని బీఆర్ఎస్ మావల మండల నాయకుడు నల్ల రాజేశ్వర్ కోరారు. శనివారం మావల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. నాయకులు గంగన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, దేవేందర్ రెడ్డి, జహీర్, రాథోడ్ రవీందర్, సుజీల్, సురేందర్, రాథోడ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. ఉట్నూర్ పట్టణ కేంద్రంలో గడపగడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. బీఆర్ఎస్ హయంలో అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, రామగిరి వాసు, సుమన్, నాతరి నరేశ్, ప్రభాకర్, నర్సింలు, అన్వేశ్, తాజ్, దినేశ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు అడిగే హక్కు లేదు

బోథ్: కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, జెడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎవరూ అభివృద్ధి చేశారో ఒకసారి అలోచించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, జెడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, అల్లకొండ ప్రశాంత్, బొడ్డు శ్రీనివాస్, మల్లెపూల సుభాష్, రాజు, రఫీ, ప్రవీణ్ కుమార్, సోలంకి సత్యనారాయణ, వినయ్, భీంరావ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతు

కైలాస్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతునిస్తున్నట్లు ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వేలైన్ సాధన సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మల నరేందర్, సిర్రా దేవేందర్ శనివారం తెలిపారు. వెనుకబడిన ఆదిలాబాద్ ప్రాంతానికి రైల్వేలైన్ జీవన్మరణ సమస్యగా మారిందదన్నారు. దీని కోసం గత పది సంవత్సరాల నుంచి ఉద్యమిస్తూనే, గత మూడు నెలల నుంచి రిలే నిరహారదీక్షలు చేశామన్నారు. సమావేశంలో కందుల రవీందర్, జాషువా పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నేరడిగొండ: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సింగారపు స్వామి శనివారం కాంగ్రెస్‌లో చేరారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లూరి ప్రఫుల్‌చందర్ రెడ్డి, బద్దం పోతారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నేరడిగొండ: మండలంలోని వడూర్‌లో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది. రాంబంగ్ల రాజేశ్వర్‌కు చెందిన గేదె శనివారం మేత కోసం వెళ్లగా.. గ్రామ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.40 వేల వరకు ఉంటుందని రైతు తెలిపాడు. అధికారులు నష్టపరిహారం అందించేలా చూడాలని రైతు వేడుకుంటున్నాడు.

రిమ్స్ వైద్యుడికి బ్రెయిన్ స్ట్రోక్

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ తిప్పస్వామికి శనివారం ఉదయం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. తన ఇంటి వద్ద ఉండగా ఒక్కసారిగా కుప్పకూలి కింద పడిపోయాడు. గమనించిన కుటుంబీకులు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆయనను హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు.

జిల్లాను టూరిజం హబ్‌గా మారుస్తాం

- మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్



మాట్లాడుతున్న రాములు నాయక్

గుడిహత్నూర్: జిల్లాను టూరిజం హబ్‌గా మారుస్తామని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాములు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశానికి కాశ్మీర్ ఎలాగో తెలంగాణకు ఆదిలాబాద్ జిల్లా అలాంటిదన్నారు. కుంటాల, పొచ్చెర, కనకాయి జలపాతాలు, కుప్టి పరివాహక ప్రాంతాలు, కవ్వాల్ టైగర్ అభయారణ్యాలు, పెన్‌గంగా పరివాహక ప్రాంతం టూరిజంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వాలు వీటిని విస్మరించాయని ఆత్రం సుగుణ గెలుపుతో వీటిని అభివృద్ధి చేయడంతో పాటు కుప్టి ప్రాజెక్టు నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ వీఆర్ఎస్ తీసుకోనుందని ఆరోపించారు. గోడం నగేశ్‌తో పాటు ఆయన తండ్రి రామారావ్ హయాంలో ఆదివాసీలకు న్యాయం జరగలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడే శీలా, కరుణాకర్, సొదాని భూమన్న యాదవ్, అంకతి రవీందర్, మాధవ్ మస్కే, ససానే మాధవ్, రాందాస్ నాయక్, రంజీత్ నాయక్, కామ్లే గణేష్ పాల్గొన్నారు.

మొన్న కాంగ్రెస్.. నేడు బీఆర్ఎస్‌లోకి



బీఆర్ఎస్‌లో చేరుతున్న ఆశన్న

తాంసి: ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ప్రచారం ఊపందుకుంది. ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి మారడం జోరుగా సాగుతోంది. మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఆశన్న గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరాడు. మళ్లీ శనివారం కప్పర్ల గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



తాంసి(కె)లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి: కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కప్పర్ల, పొన్నారి, పిప్పల్‌కోటి, తాంసి(కె), గొల్లఘాట్ గ్రామాల్లో ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆత్రం సక్కుకు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ నాగయ్య, మండల నాయకులు వినోద్ రెడ్డి, గంగయ్య, అఫ్రోజ్, రఘు, అశోక్, మహేందర్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

మరోసారి మోసపోవద్దు

నేరడిగొండ: కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మరోసారి మోసపోవద్దని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తేజాపూర్ గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి 150 రోజులైనా అమలు చేయలేదని ఆరోపించారు. యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, ఏలేటి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

అవ్వా.. మన గుర్తు కారు గుర్తు

అవ్వా.. మన గుర్తు కారు గుర్తు అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని తేజాపూర్ గ్రామంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పలువురు మహిళలు, వృద్ధులకు మన గుర్తు.. కారు గుర్తు అని కరపత్రం ద్వారా వివరించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించండి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్



రోడ్‌షోలో మాట్లాడుతున్న గోడం నగేశ్

తాంసి: పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. శనివారం తాంసి, భీంపూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పొన్నారి, హస్నాపూర్, తాంసి, కప్పర్ల, మీదుగా భీంపూర్, నిపాని, ధనోర, వడూర్ గ్రామాల మీదుగా కరంజి(టి) వరకు రోడ్‌షో నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమననారు. ఈ కార్యక్రమంలో తాంసి జెడ్పీటీసీ రాజు, సంతోష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాకేశ్, రెడ్డి రమేశ్, గజానన్, సదానంద్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: ఎంపీ అభ్యర్థిగా ఒకసారి అవకాశం ఇవ్వాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీపూర్, కుచులాపూర్, లింగి, సుంకిడి, కోత్తూర్, తలమడుగు, డోర్లి, బరంపూర్ గ్రామాల మీదుగా రోడ్ షో నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మరోసారి మోదీని ప్రధానమంత్రి చేయాలన్నారు.

నేరడిగొండ: రిజర్వేషన్లు ఎత్తివేస్తామనడం ఓ బూటకమని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు వడూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే దేశం, ఒకే చట్టం ఉంటే మీకు నష్టం ఏమిటో తెలుపాలన్నారు. ఉచిత పథకాల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు నాలుగు నెలల్లోనే విఫలమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, జ్ఞానసుధ, గాదె శంకర్, రాథోడ్ కమల్ సింగ్, చొక్కపెల్లి రాములు, తీగల నవీన్, సరసాని మహేందర్ రెడ్డి, ఆడెపు నరేందర్, రమేశ్, ప్రేమ్ సింగ్, నారాయణ సింగ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం కార్యకర్తలతో కలిసి మండలంలోని ముత్నూర్ గ్రామం నుంచి ఉట్నూర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే కేంద్రంలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ఉండాలన్నారు. ప్రజాసమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండి సామాజిక దృక్పథంతో ముందుకు వెళ్తున్న ఆత్రం సుగుణను ఎంపీగా గెలిపించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంద్రవెల్లి మాజీ ఎంపీటీసీ భవాలే సత్యానంద్, పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, ఎండీ మసుద్, జహీర్, నాగ్‌నాథ్, సోమోరే నాగోరావ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఉట్నూర్‌రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు సంతోషంగా ఉంటారని అందరికి సమాన హక్కులు కల్పిస్తుందన్నారు. ర్యాలీలో నాయకులు ఖయ్యుం, లాజర్, ఇర్ఫాన్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా బీజేపీ నాయకుల ప్రచారం



ఇంద్రవెల్లి: మాట్లాడుతున్న రితేష్ రాథోడ్

ఇంద్రవెల్లి: ఎంపీగా బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్‌లో బూత్‌స్థాయి అధ్యక్షులు, పోలింగ్‌బూత్ ఏజెంట్‌లతో సమావేశమయ్యారు. ఓటర్ల వివరాలు, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉంటేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, శివకుమార్ జైస్వాల్, ఆడావ్ చంపత్‌రావ్, మరప రాజు, మస్కే రాజువర్ధన్, దిలీప్ మోరే, రాథోడ్ భీంరావ్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రితేశ్ రాథోడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, గోడం నేగశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కొలిపాక రాజశేఖర్, కొండేరి రమేశ్, శివాజీ, లింగాగౌడ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

బోథ్: సొనాల గ్రామంలో బీజేపీ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరారు. దేశంలో మోదీ మళ్లీ రావాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మురళి, కచ్చకాయల హరీష్, రంజిత్, బాశెట్టి రమేశ్, రామగిరి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.